విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 24, జూన్ 2025 — 8 పేజీలు

ప్రజా సమస్యలపై నిరంతరం కమ్యూనిస్టుల పోరు

- శాఖ మండల మహాసభలు జయప్రదం చేయండి - సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపు

విశాలాంధ్ర-రేణిగుంట: స్వాతంత్ర పోరాటం నుండి నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీ లే అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు రేణిగుంట పంచాయతీ కార్యాలయంలో కార్తీక్ అధ్యక్షత రేణిగుంట ప్రజాసంఘాల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ సిపిఐ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరుగుతున్న మహాసభలకు ప్రాధాన్యత కూడుకున్నది అన్నారు. ఈ నేపథ్యంలో శాఖ మండల మహాసభల నుండి జిల్లా రాష్ట్ర, మహాసభల వరకు ఘనంగా నిర్వహించాలని సూచించారు. నాడు రేణిగుంట మండలంలో ప్రతి రైతుకు భూమి ఇవ్వాలి అని భూ పోరాటాలు నడిపిన చరిత్ర కమ్యూనిస్టుల దే అన్నారు. గాలేరి నగిరి ప్రాజెక్టుల నిర్మాణాల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినప్పటికీ నియంతృత్వ పోకడలు, అవినీతి మితిమీరడం తో గత ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డి కి ప్రజలు గుణ పాఠం చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాను అని అధికారం లోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తి స్థాయిలో నిలబెట్టుకోలేదని యువకులకు నిరుద్యోగ భృతి, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం హామీలు ఇంత వరకు అమలు చేయలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఏమి చెప్పినా బాబు తల ఊపడం తప్ప కేంద్రం తీసుకునే తప్పుడు నిర్ణయాలును వ్యతిరేకించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ధరలు నియంత్రించడం లో ఘోరంగా విఫలమైందన్నారు ఎన్నికల ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉపన్యాసాలు ఇస్తున్నారే కానీ కొత్త ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. గవర్నర్‌ల వ్యవస్థతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. స్వతంత్ర వ్యవస్థలను కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుని రాజ్యాంగాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని అన్నారు. శాఖ మండల నియోజకవర్గాల తిరుపతి జిల్లా సీపీఐ 2 వ మహాసభలు జయప్రదం చేయడానికి ప్రతి పార్టీ సభ్యులు కృషి -2లో

శ్రీవారి భక్తులకు అందుబాటులో లడ్డూ ప్రసాదం

- కియాస్క్ యంత్రాల ద్వారా సులభ తరం చేసిన టిటిడి

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమలలో సాంకేతికత ద్వారా భక్తులకు సేవలను సులబంతరం చేసేందుకు టిటిడి వరుస నిర్ణయాలు తీసుకుంటుంది టీటీడీలో కియోస్క్ యంత్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో 20 కియోస్కుల ఏర్పాటు చేశారు కియోస్క్ ల సహాయంతో భక్తులకు టీటీడీ సేవలు సులభంగా అందుతున్నాయి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులు హుండీ ద్వారా కాకుండా విరాళాలు ఇవ్వాలంటే పెద్ద తతంగమే ఉండేది లక్షకు పైగా విరాళాలు ఇవ్వాలంటే దాతల విభాగానికి చేరుకొని అక్కడ అన్ని వివరాలు తెలియజేసిన తర్వాతే విరాళాలు తీసుకునేవారు ఇక తాజాగా తిరుమల శ్రీవారి లడ్డు కౌంటర్ లో టీటీడీ కియోస్క్ మిషన్లను ఏర్పాటు చేసింది భక్తులు సులభంగా విరాళాలు అందజేసేలా టీటీడీ తొలుత ఈ కియోస్క్ మిషన్లను అందుబాటులోకి తీసుకు రాగా తాజాగా లడ్డూలకు మరో ఐదు కియోస్కులను విస్తరించింది. అరేదుబాటులోకి తీసుకొచ్చింది దర్శన టికెట్లు టోకెన్లపై ఉండే నంబర్ను భక్తులు ఈ కియోస్క్ లో నమోదు చేసి లడ్డూల సంఖ్యను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఈ విధానం ద్వారా భక్తులు 10 నుంచి 15 లడ్డూల వరకు -2లో

సిపిఐ గ్రామీణ శాఖ కార్యదర్శిగా శ్రీనివాసులు

విశాలాంధ్ర-తిరుపతి: గ్రామీణ శాఖ మహాసభ సిపిఐ జిల్లా సమితి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హరినాద్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళిలు హాజరయ్యారు. పరిశీలకులుగా సిపిఐ నగర కార్యదర్శి జెల్లా విశ్వనాథం జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేదల విముక్తి కోసం భారతదేశంలో 100 -2లో

- వార్త మెయిన్‌లో

రాష్ట్రానికి మోదీ వెన్నుపోటు

- టీడీపీ, వైసీపీ అరాచకాలపై పోరాటం - జగన్ కారు కిందే సింగయ్య మృతి
-పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపణ

గజ దాడులతో నష్టపోతున్న రైతులు

- ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్

విశాలాంధ్ర-పలమనేరు: రూరల్ మండలంలోని మొసలి మడుగు గ్రామ సమీపాన గల పంటపొలాలపై ఆదివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో అడవి నుంచి వచ్చిన గుంపు ఏనుగులు విడివిడిగా విడిపోయి వాటిలో కొన్ని ఏనుగులు గ్రామానికి ఆనుకుని ఉన్న పంటపొలాలపై ప్రవేశించి కోత దశలో ఉన్న కొంతమంది రైతులకు సంబంధించిన మామిడి ఇతర పంటలను ధ్వంసం చేసి నష్టపరిచాయి. గ్రామానికి చెందిన చంద్రశేఖర్ నాయుడు అనే రైతుకు చెందిన కోత దశలో ఉన్న ఎకరా మామిడి తోటలలోనికి ప్రవేశించి అందులోని కాయలను ఆరగించి నష్టపోరిచాయి. అదేవిధంగా చంద్రవేణెమ్మ అనే రైతుకు చెందిన మామిడి. పనస తోటలను ధ్వంసం చేసి నష్టపరిచాయి. అదేవిధంగా వెంకటేష్ అనే రైతుకు చెందిన పశుగ్రాసం. పిచ్చాండి అనే రైతుకు చెందిన పశుగ్రాసాన్ని నష్టపరచి.ఏటికి అవతల ఉన్న ఉమాపతి నాయుడు అనే రైతుకు చెందిన కోత దశలో ఉన్న ఒక ఎకరా -2లో

సిపిఐ తిరుచానూరు కార్యదర్శిగా శ్రీనివాసులు

విశాలాంధ్ర-తిరుపతి: సిపిఐ తిరుచానూరు శాఖ రెండవ మహాసభ సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ హరినాద్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి హాజరయ్యారు. పరిశీలకులుగా సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథం కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ లు హాజరయ్యారు. ఈ మహాసభలో గడిచిన రెండు సంవత్సరాల కాలంలో సిపిఐ పార్టీ సాధించిన పోరాటాలు పాల్గొన్న పార్టీ సభ్యులు నివాస ప్రాంతాలలో సిపిఐ పార్టీ చేసిన కృషి ప్రజా సమస్యలను గుర్తించడంలో వాటిని పరిష్కారంలో చేసిన కృషి సమీక్ష చేయడం జరిగింది అలాగే రాబోయే రెండు సంవత్సరాల కాలంలో సిపిఐ పార్టీ చేయవలసిన పోరాట కర్తవ్యాలు కోర్కెల పత్రాన్ని తయారు చేయడం జరిగింది నివాస ప్రాంతాల కృషి పై అక్కడ ఉన్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కాలనీ నివాస ప్రాంతాలలో జనరల్ బాడీ సమావేశాలు జరిపి ప్రజల భాగస్వామ్యంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చర్చించి వాటి పరిష్కారానికి పోరాట కార్యక్రమాలు రూపొందించాలని కాలనీలా అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాలు లో పనిచేస్తున్న వారందరితో విస్తృత ప్రజాసంఘాల నిర్మాణం చేపట్టాలని అందుకోసం నిత్యం నిరంతరం ప్రజలలో ఉండి పని చేయాలని అందుకు ప్రణాళికను రూపొందించడం జరిగిందిఅలాగే శాఖ నుండి -2లో

గ్రామీణ శాఖ సిపిఐ కార్యదర్శిగా శ్రీనివాసులు

(మొదటి పేజీ తరువాయి) సంవత్సరాలుగా సిపిఐ పార్టీ కృషి చేస్తుందని భారత స్వాతంత్ర పోరాటంలో సంపూర్ణ స్వాతంత్రం కోసం మొట్టమొదట నినదించిన పార్టీ సిపిఐ అని దేశంలో మొట్టమొదటి కార్మిక సంఘాన్ని స్థాపించింది సిపిఐ అని అనేక చట్టాలను బ్రిటిష్ వారితో పోరాడి సాధించిన ఘనత కార్మిక వర్గాన్ని ఏకం చేసిన ఘనత ఏఐటియుసిది అని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం ప్రైవేటు బిల్లు ద్వారా భారత పార్లమెంటులో ప్రవేశపెట్టి విజయం సాధించి దేశంలోని భవన నిర్మాణ రంగంలో లక్షలాదిమంది భవన నిర్మాణ కార్మికులకు వారి జీవితాల్లో వెలుగులు నింపింది సిపిఐ ఎర్ర జెండా అని ఆయన కొనియాడారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాలలో పూర్తి చేసుకున్న సందర్భంగా వాడు వాళ్ళ ఇంటిపై సిపిఐ జెండాలు ఎగరవేసుకొని 100 సంవత్సరాల శుభ సందర్భంగా ప్రతి గ్రామంలో 100 చెట్లను నాటడం 100 ఇండ్లపై సిపిఐ జెండాలు కట్టడం 100 కాగడాలతో ప్రదర్శనలు చేయడం వందమంది ఎర్ర షర్టులతో కవాతుల నిర్వహించడం వివిధ రకాల వినూత్న కార్యక్రమాలతో ప్రజలలో సిపిఐ పార్టీ విశిష్టతను సిపిఐ పార్టీ చరిత్రను వివరించడం కోసం గ్రామ గ్రామాన సభలు సమావేశాలు జరపాలని సమావేశం తీర్మానించింది.గ్రామీణ ప్రాంత ఏరియా సిపిఐ పార్టీ శాఖ కార్యదర్శిగా వి.శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక సాయి నగర్ అవిలాల విజయనగర్ కాలనీ శ్రీనివాసపురం కొలూరు తనపల్లి ప్రాంతాలలో పార్టీ నిర్మాణంకు కృషి చేయాలని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రైతు సంఘం వ్యవసాయ కార్మికులు నివాస ప్రాంతాలు అక్కడ గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కు ప్రణాళిక అబద్ధంగా పనిచేయాలని ఉపాధి హామీ పనులు పరిశీలన చేయాలని ఆ రకంగా భారత కమ్యూనిస్టు పార్టీని వాడు వాడేలా విస్తరణకు కృషిచేసి నగర మండల జిల్లా రాష్ట్ర జాతీయ మహాసభల జయప్రదం కు భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు విశేషమైన కృషి అందించాలని ప్రజలలో ప్రచారాన్ని నిర్వహించాలని సమావేశం తీర్మానించింది.ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు గోవిందస్వామి పర్యవేక్షించారు. సిహెచ్ రమణ నర్సింహులు వర్ధన్ మనోహరాచారి జయరాం దాము వెంకటేష్ దేవేంద్ర నాగరత్నమ్మ గోవర్ధన్ రాజయ్య ఆదయ్య మనీ లక్ష్మయ్య చంగల్ రాయులు ముని శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

గజ దాడులతో నష్టపోతున్న రైతులు

(మొదటి పేజీ తరువాయి) మామిడి కొమ్మలను పూర్తిగా విరిచేసి అందులోని కాయలను ఆరగించి చాలా నష్టపోరిచాయి. ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులతోపాటు ట్రాకర్సు కూడా రాత్రి 8 గంటలకు గ్రామానికి సమీపంలోని పంటపొలాలపై వచ్చిన ఏనుగులను అతి కష్టమ్మీద అడవిలోకి మళ్ళించడాని ప్రయత్నం చేశారు కానీ వాళ్ళకు కూడా సాధ్యపడలేదు గుంపులోని మరికొన్ని ఏనుగులు మరోవైపున వచ్చి పంటలను నష్టపరచడం వలన రైతులు పూర్తిగా నష్టపోయి సతమతమౌతున్నారు వీటిపై ప్రభుత్వం చొరవ చూపి అడివి చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేపట్టాలని ఏళ్ళ తరబడి రైతులు కోరుతున్నారు.కానీ ఏళ్ళు గడుస్తున్నా ఇంతవరకూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయక పోవడంతో ఏనుగులు పంటపొలాలపై వచ్చి ప్రతి నిత్యం పంటలను ధ్వంసం చేయడం జరుగుతున్నాయి గ్రామ సమీపాన గల అడవిలో కుంకీ ఏనుగులు ఉన్న ప్రాంత పరిధిలోనే అడవి ఏనుగులు సంచరిస్తున్నా కూడా అటవీ శాఖ వారు కూడా ఏమి చేయలేకపోతున్నారు అడవి ఏనుగుల వలన పంటనష్టాలతోపాటు ప్రాణ నష్టాలు కూడా జరగవచ్చని రైతులు అంటున్నారు వీటి శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే స్పందించి సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేపట్టాలని కోరారు.

స్కూల్ బస్సు చక్రాల కింద పడి క్లీనర్ మృతి

విశాలాంధ్ర-సూళ్లూరు పేట:



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని షార్ బస్టాండ్ సమీపంలో సోమవారం ఉదయం విషాదకర ఘటన చోటుచేసు కుంది. టైనీ టాట్స్ పాఠశాల బస్సులో పనిచేస్తున్న క్లీనర్ కొమ్మల చంద్రయ్య (59), తడ మండలం బోడిలింగలపాడు గ్రామానికి చెందినవాడు. బస్సు డ్రైవర్ మలుపు తిప్పే సమయంలో చంద్రయ్య అనుకోకుండా బస్సు నుండి కింద పడిపోయి, వెనుక చక్రం అతడిపై నుంచి వెళ్లింది. ఈ ఘటనలో ఆయన తల భాగానికి తీవ్ర గాయమవటంతో పాటు కుడి కాలికి ఎముక విరిగినట్లు సమాచారం. స్థానికులు వెంటనే స్పందించి చంద్రయ్యను సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నెల్లూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చంద్రయ్య మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇంటి స్థలాలు కేటాయించాలి

సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: విజయపురం మండలంలోని పేదలకు అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని పాత్రాద్దు వారికి ఇంటి స్థలాలు ఇప్పించాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నాయకులు రాధ ,కవిత అధ్యక్షతన విజయపురం మండలంలోని సచివాలయం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ ఈరోజు విజయపురం మండలంలో ఉన్న పేదల ప్రజలకి ఎస్సీ ఎస్టీ బీసీలకు అర్హులైన పేదలకు అందరికీ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన విధంగా మూడు సెంట్లు ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో పాత్రాద్దు ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇంటి స్థలాలను ఇవ్వాలని కోరుతూ 2023లో పెద్ద ఎత్తున పోరాటం చేయడం జరిగింది. అప్పట్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నగరి ఆర్డీవో కార్యాలయం దగ్గర 7 రోజులు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగింది. ఆ సందర్భంగా అప్పుడున్న ఆర్డీవో తాసిల్దార్ కచ్చితంగా మీకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ అప్పుడున్న ప్రభుత్వం స్పందించలేదు. 2023 లోనే కోసల నగరం సచివాలయంలో అన్నెన్లో కూడా పెట్టించడం కానీ వారికి న్యాయం జరగలేదు. ఇప్పుడైనా అధికారులు స్పందించి ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇంటి స్థలాల్లో కేటాయించాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం సచివాలయం అడ్మిన్ ఆయన సురేంద్రకి వినతి పత్రంతోపాటు అర్హులైన వారికి ఇంటి స్థలాల కోసం వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరిగింది, అందరినీ రెండు రోజుల్లో అన్నెన్లో పెట్టాలని కోరడం జరిగింది ఆయన కూడా సానుకూలంగా స్పందించి పెట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య. సిపిఐ పార్టీ మండల నాయకులు రవి యేసు పాదం మహేంద్ర, యేసయ్య గ్రామ కమిటీ నాయకులు రాజ,బాల సుబ్రహ్మణ్యం,మహిళా సంఘం నాయకులు రాధా భూదేవి ఝాన్సీ కవిత మధు మౌనిక మురుగమ్మ వీణా ఈశ్వరి, కళా, రేఖ ప్రభ లావణ్య హేమావతి మహిళలు పాల్గొన్నారు.

మాజీ మావోయిస్టు లింగప్రసాద్ తుదిశ్వాస

విశాలాంధ్ర-తిరుపతి: రాయలసీమ రాడికల్ విద్యార్థి యువజన రాజకీయాలను ప్రభావితం చేసిన మాజీ మావోయిస్టు నాయకుడు కొణిదల లింగప్రసాద్ (ఎల్ పీ)(63) సోమవారం తెల్లవారు జామున తిరుపతి సారా స్టార్ ఆస్పత్రిలో మరణించారు. కొంత కాలంగా అస్వస్థతతో బాధపడుతున్న ఎల్.పీ మూడు రోజుల క్రితం ఊపిరితిత్తుల వ్యాధితో ఆస్పత్రిలో చేరారు. తిరుపతి జిల్లా రామచంద్రా పురం మండలం రావిళ్ళ వారి పల్లెలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయనకు భార్య సరోజ (52) కుమారుడు కళ్యాణ్ శ్రీనివాస్ (28)వున్నారు. మావోయిస్టు ఉద్యమం ఊపిరి పోసుకున్న 1980 దశకం తొలి తరం రాడికల్ నాయకులలో ఎల్. పీగా ప్రజల అభిమానం చూరగొన్న లింగప్రసాద్ అనేక పోలీసు కేసులను ఎదుర్కొని జైలు జీవితం గడిపారు. తిరుపతి ఓరియెంటల్ కాలేజ్ లో చదువుతూ నాటి పీపుల్స్ వార్ విప్లవ ఉద్యమంలో భాగం అయ్యారు. చిత్తూరు జిల్లా ప్రజలు ఆయన అక్రమ అరెస్టులను ఖండించి జిల్లా వ్యాప్త బంద్ సైతం జరిపారు. కుప్పం ప్రాంతంలో కిషోర్ పేరుతో అటవీభూముల పోరాటాలకు నాయకత్వం వహించారు. కుప్పం ప్రాంతంలో సీవోగా పని చేశారు. తిరుపతి మంగళం రోడ్ లోని వైకుంఠధామంలో సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో జిల్లా నలుమూల నుండి వచ్చినటువంటి మాజీ మావోయిస్టులు చంద్రశేఖర్ రెడ్డి, అమ్మ గుంట శంకర్, సురేష్, తక్కిలిపాటి ప్రభాకర్ ,మదన్ శేఖర్, శ్రీరాములు, కిషోర్, పాదం శివన్న, కేశవులు, ప్రసూన, మేర్లపాక చంద్ర, విజయ,ప్రముఖ సాహితీవేత్త మరియు ఫిలిం డైరెక్టర్ సొదా, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామనాయుడు, చిన్నం కాళయ్య, చిన్నం పెంచలయ్య స్నేహితులు, బంధుమిత్రులు పాల్గొన్నారు. కాగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఆమె తనయుడు పరిటాల శ్రీరాములు తమ ప్రగాఢ సంతాపాన్ని లింగ ప్రసాద్ కుటుంబ సభ్యులకి తెలియజేశారు.

భర్త అంత్యక్రియల సమయంలో భార్య ఆకస్మిక మరణం

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: తిరుపతి జిల్లా సూళ్లూ రుపేటలో ఆదివారం అనారోగ్యంతో మరణించి నేత్రదానం చేసిన ఇమ్మానేని సత్యనారాయణ కు అంత్యక్రియలు జరిపిన వారి కుమారులు తిరిగి సాయంత్రం తల్లి... కూడా అంత్యక్రియలు జరపాల్సి వచ్చింది. భార్య భర్తల మధ్య ఉండే మాంగళ్య బలం ఎంత గొప్పదో ఈ సంఘటన రుజువు చేసింది, కుటుంబ సభ్యుల అంగీకారం తో ఆచార్య భరద్వాజ సేవా సంస్థ వారి ద్వారా ఇమ్మానేని బాబా మణి నేత్రాలను దానం చేశారు. ఉదయం వారి తండ్రి కి అంత్యక్రియలు జరుగుతున్న సమయం లో ఆయన భార్య రిటైర్డ్ ఉపాధ్యాయురాలు ఇమ్మానేని బాబా మణి అకస్మాతుగా కుప్పకూలి పడిపోవడం తో ఆమెను సమీప ఆసుపత్రికి తరలించే సరికి మరణించడం ఓ విచిత్ర సంఘటనగా మారింది, భర్త మరణం తో ఆయనతో గడిపిన రోజులను గుర్తుచేసుకుంటూ ఆమె మనోవేదనకు గురికావడం తో ఆమె కూడా మరణించడం హృదయ విదారకమైన సంఘటనగా మారింది ఉదయం తండ్రి అంత్యక్రియలు జరిపిన కుమారులు సాయంత్రం తల్లికి కూడా అంత్యక్రియలు జరపాల్సి వచ్చింది. భార్యాభర్తల మధ్య ఉండే మాంగళ్యబలం ఎంత గొప్పదో ఈ సంఘటన రుజువు చేసింది. ఇమ్మానేని కుటుంబ సభ్యులు, బంధువులు ఈ సంఘటన చూసి కన్నీరు మునీరు అయ్యారు.

సిపిఐ తిరుచానూరు కార్యదర్శిగా శ్రీనివాసులు

(మొదటి పేజీ తరువాయి) మండల పట్టణ జిల్లా రాష్ట్ర జాతీయ మహాసభలు మే నెల నుండి సెప్టెంబర్ నెల వరకు షెడ్యూల్ ను జాతీయ సమితి విడుదల చేసిందని అందులో భాగంగానే శాఖా మహాసభలు జరుగుతున్నాయని సిపిఐ పార్టీ నిర్వహించే ప్రజాసంఘాలు నిర్వహించే పోరాట కార్యక్రమాలలో పార్టీ సభ్యులందరూ చాలా చురుకుగా పాల్గొనాలి ప్రజలందరూ సమీకరించాలి సంఘాలు పెట్టాలి సమస్యల పరిష్కారం కు నిరంతర పోరాటాలు నిర్వహించాలని మహాసభకు హాజరైన నాయకులు దిశా నిర్దేశం చేశారుఈ సందర్భంగా శాఖ కార్యదర్శిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తిరుచానూరు పార్టీ సిపిఐ కార్యదర్శిగా ఎంఆర్ పల్లి శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఏరియా బాధ్యుల ను కూడా నిర్ణయించడం జరిగింది - దామినేడు లక్ష్మీ నగర్ యోగిమల్లవరం తిరుచానూరు వివి నగర్ రామకృష్ణారెడ్డి నగర్ తారకరామ కాలనీ ప్రశాంతి నగర్ చంద్రశేఖర్ కాలనీ నివాస ప్రాంతాలలో కృషి జరపాలని సమావేశం తీర్మానం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య పుంగావనం వేణుగోపాల్ మస్తానమ్మ శివ శంకర్ పర్వీన్ దామోదర్ రెడ్డి బాబు ఈశ్వరమ్మ మల్లికార్జున్ ఏడుకొండలు రమేష్ పలని రెడ్డి నాయక్ ఆనంద్ ఉమా శంకర్ సుమిత్ర ఘని నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల పోరు

(మొదటి పేజీ తరువాయి) చేయాలని పిలుపునిచ్చారు ఈ మహాసభల సందర్భంగా పార్టీ ప్రతిష్టత ను పెంచే విధంగా సహరించాలని కోరారు. సిపిఐ ఏఐటియుసి నాయకులు వైయస్ మనీ కార్తీక్ చంద్రకళ సుబ్బరాజు సెల్వ రమణ ఖాదర్ బాషా భాను అమ్ములు శశిరేఖ గురవయ్య షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి భక్తులకు అందుబాటులో లడ్డు ప్రసాదం

(మొదటి పేజీ తరువాయి) పొందవచ్చు ఆ తర్వాత కనిపించే కోడ్ ను భక్తులు తమ మొబైల్ ద్వారా స్కాన్ చేసి పేమెంట్ చేస్తే ఓ రసీదు వస్తుంది దాంతో నేరుగా కౌంటర్ వద్దకు వెళ్లి లడ్డూలు పొందవచ్చు ఎలాంటి దర్శన టోకెన్లు టికెట్లు లేని భక్తులకు అయితే తమ ఆధార్ నెంబరును నమోదు చేసి రెండు లడ్డూలు పొందవచ్చు.

శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానము హుండీ లెక్కింపు

విశాలాంధ్ర -చౌడేపల్లి: హుండీ ద్వారా అమ్మవారి కిఆదాయం86 84 343 రూపాయలు అమ్మవారిచౌడేపల్లి మండలము, దిగువపల్లి గ్రామములో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్లుపల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానము నందు సోమవారము జరిగిన హుండీ లెక్కింపు నందు దేవస్థాన ఆదాయం 46 రోజులకు గాను నగదు రూపంలో రూ. 86,84,343.00, బంగారు 61-400 గ్రాములు, వెండి 780-400 గ్రాములు, ఫారెన్ కరెన్సీ మరియు శ్రీ రణభేరి గంగమ్మ దేవస్థానము ఆదాయం రూ. 59,250.00 వచ్చినవి. సదరు లెక్కింపునకు దేవస్థాన ఉప కమీషనరు కార్యనిర్వహణాధికారి జె. ఏకాంబరం, చిత్తూరు జిల్లా, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనరు చిట్టెమ్మ , చౌడేపల్లి పోలీస్ సిబ్బంది, ఇండియన్ బ్యాంక్, పుంగనూరు వారు మరియు దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మదర్ థెరిసా విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-గంగవరం: గత రెండు రోజుల క్రితం విడుదలైన ఎస్వీ యూనివర్సిటీ మూడవ సెమిస్టర్ ఫలితాల్లో మదర్ థెరిసా కళాశాల విద్యార్థులు ప్రభం జనం సృష్టించారు.బీసీఏలో షేక్ సాలియా9.55ఎస్.మౌనిక9.47 ఎస్. షారికా అఫ్రీ 9.45,ఎస్.శ్రావ్య 9.38 ఎస్.సిఫాన 9.32ఉత్తమఫలితాలతో ప్రభంజనం సృష్టించారు. అలాగే బీబీఏ నందు ఎం.హర్షిత 9.33ఎం. నిహారిక 9.31 ఫలితాలు సాధించారు. ఆర్.భవ్య 9.22 పి.భవిత 9.07విషా ఇస్తాఅంజుమ్9.07 జీఎస్జీపీఏ సాధించి కళాశాల స్థాయిలో టాపర్స్ నిలిచారు.బి. కాం, బిబిఏ, బీసీఏ, బీఎస్సీలో రెండవ సంవత్సరం మూడవ సెమిస్టర్ నందు 305 డిస్టింక్షన్లు, 135 ప్రథ మశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని కళాశాల ప్రన్సిపాల్ యస్. మధుసూధన రావు తెలిపారు. వీరి విజయానికి కారకులైన విధ్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులను కరెస్పాండెంట్ ఎం.రవీంద్ర బాబు,చైర్మన్ ఎం.సునీల్, అకడమిక్ అడ్వైజర్ రాజేంద్ర రెడ్డిలు అభినందించారు.

అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా నరహరిపేటలో ర్యాలీ

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నరహరిపేటలో అంతర్జాతీయ ఒలంపిక్ డేను పురస్కరించుకుని ఘనంగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడల పట్ల అవగాహన పెంపొందించేందుకు, అలాగే అంతర్జాతీయ ఒలంపిక్ క్రీడల ప్రాధాన్యతను తెలియజేసేందుకు ఉపాధ్యాయులు వివరణలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రఫీక్ అహ్మద్ జిల్లా క్రీడాధికారి రెజ్లింగ్ కోచ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె.దుర్వాసులు, పీడీలు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ టిఆర్ ఢిల్లీబాయి, విద్యార్థులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు పాఠశాల యాజమాన్యం చేసిన ఈ ప్రయత్నం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

జవహర్‌ను కలిసిన ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు

విశాలాంధ్ర-వెంకటగిరి: విజయవాడ పట్టణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల కమిషన్ కార్యాలయంలో నూతనంగాఎన్నిక కాబడిన ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ అయినా మాజీ మంత్రివర్యులు కే.ఎస్.జవహర్ ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు గద్దల మునెయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గద్దల మునెయ్య ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ తో షెడ్యూల్ కులాల సాంఘిక, ఆర్థిక, అభివృద్ధి విషయాల పైన చర్చించారు. ఆయన వెంట ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యకర్తలు ఉన్నారు.

మామిడికి గిట్టు బాటు ధర కల్పించాలి

జెసికి భారత చైతన్య యువజన పార్టీ నేతల వినతి



విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లాలో తోతాపురి మామిడి కి గిట్టుబాటు ధర కల్పించాలని భారత చైతన్య యువ జన పార్టీ నేతలు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యా దరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలు మాట్లాడుతూ జిల్లాలో మామిడి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తోతాపురికి 12 రూపాయలు మద్దతు ధర ప్రకటించిన జిల్లాలో సక్రమంగా అమలు కావడంలేదని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత జిల్లాలోని రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని, కనీసం 15 రూపాయలు ధర ప్రకటించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ నేత వెంకటేష్ తో పాటు పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిహారం కోసం మహిళ ఆత్మహత్య యత్నం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పరిశ్రమల భూసేకరణలో భాగంగా భూ సేకరణ పరిహారం కోసం తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో దళిత మహిళ ఆత్మహత్యాయత్నం ప్రయత్నించిన సంఘటన మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం చోటు చేసుకున్నది. మండలంలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన వెంకటయ్య వెంకటమ్మ లకు ఏకైక కుమార్తె సి.సరస్వతి 59 ప్రభుత్వం నా తల్లిదండ్రులు సర్వే నెంబర్ 345/5 లో ఎ 1- 31, సెంట్లు,345/1 లో ఎ 1- 1 సెంట్లు డి కె టి,భూమిని జీవనోపాధి కోసం ప్రభుత్వం అందించింది. వివాహ నిమిత్తం నన్ను వడమాలపేట మండలం పూడి గ్రామంలో చిటికెల కృష్ణయ్యకు ఇచ్చి వివాహం చేశారు, ఆస్తిని నేను అనుభవించుకొనుచుంటుండగా, తల్లిదండ్రులు మరణించిన తర్వాత సర్వహక్కులు నాకు చెందినవి. గ్రామంలో కొంతమంది వ్యక్తులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై, బి బుడ్డయ్య కుమారుడు బి.వెంకటయ్యకు సదరు భూమిని రికార్డులు పొందుపరిచారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల కోసం ఏపీఐఐసి కింద 2018 లో భూ సేకరణలో భాగంగా నా ఆస్తి కూడా అధికారులు రికార్డులు నమోదు చేశారు. నష్ట పరిహారం అందించే సమయంలో రికార్డులను తారుమారు చేసి నష్టపరిహారం రాకుండా అడ్డుకుంటున్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు. నా తల్లిదండ్రులు ఆస్తికి వారసురాలనైన నన్ను తొలగించి గ్రామంలోని దళితులకు పరిహారం చెల్లించడంలో అధికారులు ఎక్కువ చొరవ చూపుతున్నారని వేదన చెంది పెట్రోల్ పోసుకొని హత్య ప్రయత్నం చేసుకున్నది. చుట్టూ ఉన్న ప్రజలు పోలీసులు తక్షణమే స్పందించి ఆమెను కాపాడారు. ఆమె రెవెన్యూ అధికారులు చుట్టూ పలు పర్యాయాలు తిరిగిన అధికారుల నిర్లక్ష్య ధోరణితో మరణమే శరణ్యం అంటూ ప్రాణాలు తీసుకుంటున్నానని ఆమె వేదనతో వివరించారు. తహసిల్దార్ శ్రీదేవి స్పందిస్తూ. పూర్వఫరాలు పరిశీలించి నీకు తగులు న్యాయం చేస్తాం అంటూ హామీ ఇవ్వడంతో హత్య ప్రయత్నం. విరమించుకున్నది.

రోడ్డు మరమ్మతులు చేపట్టిన గ్రామస్తులు

విశాలాంధ్ర-పాకాల: గుంతల మయమైన రోడ్డును ప్రభుత్వం కోసం ఎదురు చూడకుండా పాకాల మండలంలో గ్రామస్తులే బాగు చేసుకున్నారు. పాకాల మండలం వల్లివేడు క్రాస్ రోడ్డు నుండి రమణయ్యగారిపల్లి వరకు గుంతలమైన రోడ్డును టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు షాజహాన్ భాష ఆధ్వర్యంలో మామిడి వ్యాపారి ఖాదర్ భాషా సహకారంతో జేసిబి, ట్రిప్పర్‌ల సాయంతో మట్టిని తీసుకువచ్చి రోడ్డుపై పడ్డ గుంతలన్నింటిని పూడ్చి వేశారు. ఈ సందర్భంగా రమణయ్యగారిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు షాజన్ భాష మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్న స్ఫూర్తితో వాహనదారుల సౌకర్యార్థం అలాగే మామిడి రైతుల రవాణాకు ఇబ్బంది లేకుండా ఖాదర్ బాషా సహకారంతో గుంతలమైన రోడ్డుకు మరమ్మత్తులు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. రోడ్డును బాగు చేయడం పట్ల పలువురు వాహనదారులు,ప్రజలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు.

గ్లోబల్ మామిడి గుజ్జు పరిశ్రమ వద్ద రైతులు ధర్నా

విశాలాంధ్ర-పూతల పట్టు: పూతలపట్టు నియోజకవర్గం పూత లపట్టు మండలం ఎర్ర చెరువు పల్లె గ్రామం కొండ్రెడ్డిపల్లి వద్ద గల గ్లోబల్ ఫ్యాక్టరీ మామిడి గుజ్జు పరిశ్రమ వద్ద సోమవారం ఉదయం మామిడి రైతులు ధర్నా చేశారు. మాజీ బిజెపి మండల అధ్యక్షుడు లంకపల్లి సోమశేఖర్ చౌదరి ఆధ్వర్యంలో రైతుల ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ ఫ్యాక్టరీ యజమాన్యం రైతులకు భోజనం నీరు వసతి కల్పించడం లేదని ఆయన తెలిపారు. ఈ సమాచారం అందుకున్న పూతలపట్టు తాసిల్దార్ రమేష్ బాబు ఫ్యాక్టరీ వద్దకు చేరుకొని రైతులకు ఎటువంటి అసౌకర్యాలు కల్పించకుండా అన్ని సదుపాయాలు అందజేయాలని గ్లోబల్ ఫ్యాక్టరీ యాజమాన్యంనకు తాసిల్దారు రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని యజమానియాలతో మాట్లాడారు.

ఆక్స్‌ఫర్డ్ డిగ్రీ విద్యార్థుల ర్యాంకుల ప్రభంజనం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎస్వీ యూనివర్శిటీ సోమవారం విడుదల చేసిన 3వ సెమిస్టర్ ఫలితాల్లో అక్స్‌పర్డ్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బీఎస్పీ (హనర్స్) ఎంఎస్‌సీఎస్‌లో బి.హారి 8.39, నరేంద్ర 8.27, తేజస్విని 8.18, బీఎస్సీ హానర్స్ ఎంపీసీఎస్‌లో మునిక్రాంతి 8.38, చైతన్య 811, తిమోజీ 7.92 పాయింట్లతో యూనివర్శిటీలో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. బీఎస్సీ (బయో టెక్నాలజీ)లో పావని 9.22, ఆసిఫా 8.94, లిఖిత 8.78 పాయింట్లను సాధించి వరసు మూడు స్థానాలను సాధించారు. బీకాం (హానర్స్)లో సింధుప్రి 9.02, నిలావతి 8.80, రాజేశ్వరి 8.57 పాయింట్లను సాధించారు. వీరిని కళాశాల కరస్పాం డెంట్ మధుసూదన్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

వైసీపీ ఎమ్మెల్యే రైతుల గురించి మాట్లాడటం సిగ్గుచేటు

విశాలాంధ్ర-పుంగనూరు: పుంగనూరు పర్యటనలో భాగంగా ఆదివారం రోజున పుంగనూరు వైఎస్ఆర్సిపి శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిర్వహించిన మీడియా సమావేశంలో కూటం ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసి వారి జీవితాలతో చెలగాటమాడుతున్నదని ఆయన విమర్శించడం జరిగింది అందులో భాగంగా సోమవారం రోజున టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్ మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ పుంగునూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రైతులు గురించి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడే పుంగునూరు నియోజకవర్గంలో నేతిగుంట్ల పల్లె ఆవుల పల్లె వద్ద రెండు రిజర్వాయర్లు ఏర్పాటు చేయడం కోసం రైతులు వద్దనుండి భూములు లాక్కొని రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి అవి పూర్తి గా వస్తున్న ఇంతవరకు రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం ఇవ్వలేదన్నారు అలాంటి వ్యక్తి రైతులను బాగు చేసే విధంగా వారు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు మామిడి రైతులు గత ప్రభుత్వంలో ధరలు లేక తోటలోనే కాయలు వదిలేసిన తీవ్ర నష్టపోయారన్నారు. కానీ మా ప్రభుత్వం రైతులను ఆదుకునే విధంగా గిట్టుబాటు ధర కల్పించాలని గిట్టుబాటు ధర ప్రకటించిందన్నారు ఎమ్మెల్యేకు స్వయంగా ఉన్న ఫ్యాక్టరీకి మామిడికాయలు తోలే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర కంటే రెండు రూపాయలు అదనంగా ఏమన్నా ఇచ్చి ఆదుకున్న సందర్భం ఏమన్నా ఉందా అని ఆయన ప్రశ్నించారు. గతంలో టైటిల్ యక్ట్ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టి వారి భూములు లాక్కున్న చరిత్ర వైసిపి ప్రభుత్వానిది అన్నారు. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆ జీవోను రద్దుచేసి రైతులుకి అండగా నిలబడిందన్నారు గత ప్రభుత్వంలో వరి రైతులకు 84 724 మంది రైతులకు దాన్యం బకాయిలు 16 7447 కోట్ల రూపాయల్లో పెండింగ్ పెడితే మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదట విడత 1000 కోట్లు రెండో విడతలో 6, 4747 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. పుంగునూరులో పేపర్ మోషన్ కంపెనీ వస్తుందని ఆయన అన్నారు అది కచ్చితంగా మా కూటమి ప్రభుత్వం ద్వారా ఏర్పడి తద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు గతంలో శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాలు డైరీ పాడి రైతులను దోచుకుంటే పాడే రైతులు రోడ్డుపైన ధర్నా చేసిన సంఘటన మర్చిపోయారేమో అవి తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హెచ్చరిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో జగదీష్ పర్వేజ్ నూరుల్లా పెద్ద మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలంలో నెలకొన్న భూసమస్యలను పరిష్కరించాలని సీపీఐ నాయకులు కోరారు. సోమవారం తహసీల్దారు జనార్ధన్‌రాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకుడు మించల శివకుమార్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలంలోని అమ్మపాళెం, చుక్కలనిడిగల్లు ఎస్టీకాలనీ, కేపీమిట్ట, సుబ్బానాయుడు కండ్రిగ, తొండమనాడు, భగత్‌సింగ్ కాలనీ, ముచ్చివోలు తదితర గ్రామాల్లో చాలా మంది నిరుపేదలో ఇంటి స్థలాలు లేక ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాల వారు నివసిస్తునానరని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఇంటిస్తలాలు పంపిణీ చేయాలని కోరారు. ఇక గ్రామాల్లో నెలకొన్న భూసమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, సుబ్రహ్మణ్యం, నరసింహారావు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా మృత్యుంజయస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయం లోని మృత్యుంజయస్వామికి సోమవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతిపూజ, కలశ స్థాపన పూజలు చేశారు. అనంతరం స్వామివారికి చందనం, నారికేళ్ల, పసుపు, కుంకుమ, విభూధి వంటి వాటితో అభిషేకాలు చేశారు. అనంతరం సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులుచెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆధికారులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి మార్గంలో నలుగురు స్మగ్లర్లు అరెస్టు

15 ఎర్రచందనం దుంగలతో పాటు కారు స్వాధీనం

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి-శ్రీవారిమెట్టు మార్గంలో నలుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేయడంతో పాటు, వారి నుంచి 15 ఎర్రచందనం దుంగలు, రవాణా చేస్తున్న కారును టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జె. బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి. వినోద్ కుమార్ టీమ్ ఆదివారం రాత్రి భాకరాపేట రేంజిలోని నాగపట్ల అటవీ పరిధిలోని శ్రీవారిమెట్టు నుంచి చంద్రగిరి వెళ్లే మార్గంలో వాహనాల తనిఖీ చేపట్టారు. సోమవారం తెల్లవారుజామున వేగంగా వచ్చిన ఒక కారు పోలీసులను చూసి ఆగిపోయింది. ఇంకా అందులోని వ్యక్తులు కారు దిగి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే టాస్క్ ఫోర్స్ పోలీసులు స్పందించి, వారిని చుట్టుముట్టారు. కారులో చూడగా 15 ఎర్రచందనం దుంగలు కనిపించాయి. పట్టుబడిన వారిని తమిళనాడు వాసులుగా గుర్తించారు. వారిని దుంగలతో సహా తిరుపతిలోని టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పిజిఆర్ఎస్ కు 244 అర్జీలు

ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలి

జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి అధికారులను ఆదేశించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు దేవేంద్ర రెడ్డి, శివశంకర్ నాయక్, సుధారాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ -117, పంచాయతీ రాజ్ -25, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -9, హెూం శాఖ -4, సివిల్ సప్లైస్ -9, స్కూల్ ఎడ్యుకేషన్ -27, డి ఆర్ డి ఏ- 5, విద్యుత్ శాఖ- 1, ఏపీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ -14, హార్టికల్చర్ -1, ఏపీఐఐసి -1, ట్రైబల్ వెల్ఫేర్ -1, మెడికల్, ఎడ్యుకేషన్ -2, సర్వే ల్యాండ్ రికార్డ్స్-6, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ -1, విభిన్న ప్రతిభావంతుల శాఖ -1, సచివాలయ శాఖ -1, ఆర్టీసీ -4, జల వనరుల శాఖ -4, పశుసంవర్ధక శాఖ -1, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ -1, ఆర్అండ్బి -1, ఎస్సి కార్పొరేషన్ ఫైనాన్స్ -1, రూరల్ డెవలప్మెంట్ -1, బిసి వెల్ఫేర్ -1, గనుల శాఖ -1, మత్స్య శాఖ -3, ఎండోమెంట్ -1 మొత్తం 244 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను డిఆర్ఓ ఆదేశించారు.

ఎగువ గూళూరు పాఠశాల విలీనం చేస్తే నిరాహారదీక్ష చేస్తాం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మండలం తడుకు పంచాయతీకి చెందిన ఎగువ గూళూరు ప్రాథమిక పాఠశాల గత డెభైఐదు సంవత్సరాలుగా కలదు. ఈ ప్రాథమిక పాఠశా లలో విద్యార్థులకు అన్ని వసతులు కలవు. ఇక్కడ చదివే విద్యార్థులు అందరూ దళితులే, ఇక్కడ 19 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఐతే సిరుగురాజు పాలెం పంచాయతీ దిగువ గూళూరు గ్రామానికి విలీనం చేస్తున్నారు. అక్కడ 9 మంది విద్యార్థులు కలరు. ఎగువ గూళూరు గ్రామం నుంచి దిగువ గూళూరు గ్రామానికి వెళ్ళాలంటే చాలా ఇబ్బందులు కలరు, కుక్కల బెరదలు కూడా ఎక్కువగా వుంది. ఎగువ గూళూరు ప్రాథమిక పాఠశాల దళిత విద్యార్థులు ఉన్నారు కాబట్టి,ఎగువ గూళూరు లోనే పాఠశాల ఉండాలి.మా ప్రాథమిక పాఠశాలను విలీనం చేస్తే గ్రామ దళితులు, అంబేద్కర్ సంఘాలు, ప్రజా సంఘాలు ఆద్వర్యంలో పుత్తూరు ఎం.ఈ.ఓ ఆఫీసు ముందర నిరాహార దీక్ష చేస్తామని, పుత్తూరు డిప్యూటీ తహసీల్దార్ కె.అశోక్ రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు వి.శ్రీనివాసులు, టి.శంకర్, జి.రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి సూపర్వైజర్లు ఇందిరా, షామిని, మీనా లు సోమవారం వృద్ధాశ్రమంలో అన్నదానం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఐసిడిఎస్ సిడిపిఓ శోభారాణి, సూపర్వైజర్లు ఇందిరా, మీనా, షామిని లను పర్యవేక్షకులు ప్రకాష్ సాలువులు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు పాల్గొన్నారు.

లారీలో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధి లోని చెమిర్తి గ్రామ సమీపాన లారీ అగ్ని ప్రమాదా నికి గురైన సంఘటన చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ వివరాల మేరకు గూడూరు మండలంలోని తుంగపాళెం గ్రామ సమీపంలోని ఓ పరిశ్రమ నుంచి హైడ్రోక్లోరిక్ యాసిడ్ లోడులో లారీ కర్నూలుకు వెళుతుంది. లారీ చెమిర్తి గ్రామ సమీపానికి రాగానే ఇంజన్లో వైర్లు షాట్సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించడంతో డ్రైవర్ క్యాబిన్, టైర్లు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. దీంతో పెను అగ్నిప్రమాదం తప్పింది. ఈ సంఘటన ఎవరు గాయపడలేదు. ఈ ప్రమాదం వలన సుమారు రూ. 9 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు అగ్నిపమాపక శాఖ అధికారి రమణయ్య తెలిపారు.

ఆర్జిఎస్ఏ కార్యాచరణపై మహిళా సర్పంచులకు శిక్షణ

విశాలాంధ్ర-సత్యవేడు: తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయంలో జూన్ 30 నుంచి జూలై 2వ తేదీ వరకు మహిళా సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని స్థానిక ఎంపీడీవో త్రివిక్రమరావు పేర్కొన్నారు. 2024 - 25 సంవత్సరానికి సంబంధించి ఆర్‌జిఎస్ఏ కార్యాచరణ ప్రణాళికపై మహిళా సర్పంచులకు శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. అందువల్ల సంబంధిత పంచాయతీ సెక్రటరీలు ముందుగానే శిక్షణ కార్యక్రమం వివరాలను మహిళ సర్పంచ్లకు తెలియజేసి 100 శాతం హాజరయ్యేలా చూడాలన్నారు. మండలంలో 18 మంది మహిళా సర్పంచులు మూడు రోజుల శిక్షణ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నిరుద్యోగ భృతి కోసం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధర్నా హాస్యస్పందం

విశాలాంధ్ర-పుంగనూరు: జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పాలడుగు రెడ్డప్ప నాయుడు సోమవారం తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి కోసం వైయస్సార్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధర్నా నిర్వహిస్తామనడం హాస్యాస్పందంగా ఉందన్నారు. 2018 సంవత్సరంలో అధికారంలో ఉన్న మా తెలుగుదేశం పార్టీ ఆరు లక్షల మందికి నిరుద్యోగ భృతి ఇస్తే 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ పథకాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు 2019 నుండి 2024 వరకు అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ఒక డీఎస్సీ నిర్వహించలేదన్నారు. ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఏ ఒక్కరికైనా ఉద్యోగం కల్పించిన పాపాన పోలేదన్నారు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పదహారువేల 500 మందికి ఉద్యోగాలు ఇవ్వడం

కొరకు మెగా డీఎస్సీ నిర్వహించామన్నారు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఫీజు బకాయిలు 3400 కోట్లు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రులు నట్టేట ముంచిన ఘన చరిత్ర వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈరోజు మా కుటుంబ ప్రభుత్వం దేశ విదేశాల నుండి అనేక పరిశ్రమలు రాష్ట్రాన్ని తెచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు నిరుద్యోగ భృతి ఇవ్వడం కొరకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు అతి తొందరలో ప్రతి ఒక్క నిరుద్యోగికి నిరుద్యోగ భృతి కల్పిస్తుందన్నారు మీకు మీ పార్టీకి కొంతైనా సిగ్గుండాలి అన్నారు. ఏ మొహం పెట్టుకొని నిరుద్యోగ భృతి వలన అడుగుతున్నారన్నారు మీ ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలన్నిటిని అంచలంచెలుగా మా ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థులు ఆదుకోవడం జరిగిందన్నారు ఇకనైనా అలాంటి పనులకు స్వస్తి పలికితే బాగుంటుందని ఇతవు పలికారు.

డీవిసత్రంలో పలు అర్జీలు

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని తహశీల్దారు కార్యలయంలో సోమవారం ఏర్పాటు చేసిన గ్రీవేన్స్ డే కు పలు అర్జీలు అందాయి. ముఖ్యంగా తల్లికి వందనం పథకంలో వివిధ సమస్యలతో రిజక్ట్ అయిన లబ్దిదారులు అర్జీలను వెలవించారు. అనంతరం తహశీల్ధారు శైల కుమారి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలను ఎప్పటికి అప్పుడే పరిష్కరించాలన్నారు. వీరితో ఎంపిడీవో గోవర్ధానా, ఎఈ హరిక్రిష్ణా, మోహన్, ఎవో జ్యోతిమ్మయి తదితరులున్నారు.

యువత,విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్:రాష్ట్రవ్యాప్తంగా యువతకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం తిరుపతి కలెక్టరేట్ ఎదుట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం యువతకు ఎన్నో హామీలు ఇచ్చిందని, కానీ ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, వసతి దీవెన, విద్యా దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి హామీలు వెంటనే అమలు చేసి యువతలో ఉన్న నిరాశను తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ హామీలను అమలు చేయకపోతే రాష్ట్ర యువత, విద్యార్థులు తీవ్ర నిరాశకు గురైపోతారు. పెడదారి పట్టే పరిస్థితి వస్తుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించాలి. ఎన్నికల ముందు ఇచ్చిన మాయ మాటలు విని మోసపోయిన యువతకు న్యాయం జరగాలి" అని వారు పేర్కొన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో యువజన విభాగాలు, విద్యార్థి విభాగాలు ఉద్యమాన్ని చేపట్టినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, పార్టీ సీనియర్ నేతలు, మహిళలు, కార్యకర్తలు, విద్యార్థి సంఘాల నాయకులు భారీగా పాల్గొన్నారు. ఆందోళన అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు.

నిరుద్యోగ భృతి ఫీజు రిమెంబర్ స్ మెంట్ వెంటనే రిలీజ్ చేయాలి

విశాలాంధ్ర-పుంగనూరు:నిరుద్యోగ భృతి ఫీజు రిమెంబర్స్ మెంట్ వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ వైయస్సార్ పార్టీ యువజన సంఘం నాయకులు కొత్తపల్లి చెంగారెడ్డి రాజశేఖర్ రెడ్డి హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అవుతున్న ఈ సంవత్సరకాలంలో విద్యార్థులకు సంబంధించిన ఏ ఫీజు బకాయిలు చెల్లించలేదన్నారు. ఎన్నికల సమయంలో కూటం ప్రభుత్వం మాయమాటలు చెప్పి నిరుద్యోగుల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చినవారు రాష్ట్రంలో ఏ ఒక్క నిరుద్యోగులకు ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదన్నారు ఇప్పటికైనా బకాయిలు ఉన్న ఫీజులు నిరుద్యోగ భృతి వెంటనే రిలీజ్ చేయాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం : సుజన్ రాజు

విశాలాంధ్ర -చౌడేపల్లి : యానాది కాలనీకి చెందిన ఇరువారం రెడ్డెప్ప గతనెల రోడ్డుప్రమాదంలో మరణించాడు. రెడ్డెప్ప ఐదుగురు పిల్లలు భార్య రోడ్డున పడ్డారు కనీస ఆధారాలకు కూడా నోచుకోని యానాదులకు చౌడేపల్లి తహసీల్దార్ హనుమంత్ నాయక్,ఎస్సై నాగేశ్వర్ రావ్ సహకారంతో చౌడేపల్లికి చెందిన డాక్టర్ మహేష్ యానాధులకు ఆధార్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేపించి చౌడేపల్లి, బాలసముద్రంకి చెందిన వ్యాపారవేత్త, సామాజికవేత్త చౌడేపల్లి జనసేన యువనాయకుడు అయిన సృజన్ రాజు అనాధలుగా మారిన 5 మంది పిల్లలను వాళ్ళు చదివించే బాధ్యత తీసుకున్నారు. చౌడేపల్లి గోసలకుర్పల్లి పాఠశాలలోని యానాధుల పిల్లలకి పెన్నులు, పుస్తకాలు, బట్టలు, వారికి అవసరం అయిన దుప్పట్లు, చాపలు, బకెట్లు అందజేశారు. పాములహరి, ప్రభాకర్, అర్జున్ రాజు, భార్గవ్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రత్నమ్మ, నాగరాజా, ఈశ్వరయ్య గార్ల మధ్య అందజేశారు.

కాణిపాకం దేవస్థానానికి వెండి ఎలుక వాహనం విరాళం

విశాలాంధ్ర-పూతలపట్టు: కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానానికి హైదరాబాదుకు చెందిన పంకజ్ కుమార్ కుటుంబ సభ్యులు 7 లక్షల రూపాయల విలువైన 7 కిలోల వెండి ఎలుకవాహనాన్ని విరాళముగా అందజేశారు.దాత కుటుంబానికి ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు, శేష వస్త్రం, చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవీంద్రబాబు ,సూపరెండెంట్ కోదండపాణి, ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

సూపర్ పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు మురళి మోహన్

విశాలాంధ్ర-పూతలపట్టు:ఏడాది కాలములో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలపై సమీక్షిస్తూ పాలనలో మార్పులకు నాంది పలుకుతూ విజయవాడలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృతంలో సోమవారం జరిగిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజవర్గం శాసన సభ్యులు డాక్టర్ కే. మురళీమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీలక అంశాలపై తన అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ గత ఏడాది కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌కు నూతన ఊపు వచ్చిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన పథకాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చిందన్నారు. విద్య ,వైద్యం ,వ్యవసాయం, యువజన ,సాధికారత వంటి రంగాల్లో చూపిన చొరవ అనతి కాలములోనే ఫలితాలివ్వడం గర్వ కారణం అని అన్నారు. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర విజయం 2047 దిశగా మనం ముందుకు సాగుతున్న విధానం భవిష్యత్తును ఆకారమిచ్చే విధముగా ఉంది అని ఆయన పేర్కొన్నారు. .అలాగే ప్రజల అవసరాలను నేరుగా గుర్తించి వాటిపై వేగంగా స్పందించే పాలన తీరును అభినందనీయంఅని తెలిపారు. ఇది కేవలం సూపర్ పాలనకు తొలి అడుగు మాత్రమే కాదు చంద్రబాబు దూర దృష్టి నైపుణ్యం రాష్ట్రానికి అతి కీలకమైన మార్గదర్శకం అని ఆయన పేర్కొన్నారు.

మహిళా సర్పంచ్ లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : గ్రామ పంచాయతీల్లో పరిపాలన సాగిస్తున్న మహిళా సర్పంచ్ లకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తిరుపతి రూరల్ మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం శిక్షణ తరగతులను ప్రారంభం చేశారు.తిరుపతి రూరల్ , చంద్రగిరి మండలాలకు చెందిన 39మంది మహిళా సర్పంచ్ లు ఈ శిక్షణలో పాల్గొనున్నారు. తిరుపతి రూరల్ మండలం ఎంపీడీఓ రామచంద్ర మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో మహిళా సర్పంచ్ లు సువరి పాలన అందించాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు, విధులు గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలి అన్నారు.ఏ రకమైన నిధులు దేనికి ఖర్చు చేయాలి అన్న అంశంపై పూర్తి అవగతం చేసుకోవాలని సూచించారు.ఇప్పటికే పలుమార్లు శిక్షణ తరగతులు జరిపినా తెలుసుకోవాల్సిన అంశాలు చాలానే ఉంటాయన్నారు.ప్రతి ఏటా కేంద్రం విడుదల చేసే ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల్లో పారిశుధ్యం,విద్యుత్తు,నీటి సరఫరా వంటి మౌళిక వసతులకు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందని చాలా మందికి తెలియక ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ శిక్షణ వల్ల సర్పంచ్ లు పరిపాలనలో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని చెప్పారు.ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభంలో తిరుపతి రూరల్ మండలం డిప్యూటీ ఎంపీడీఓ దయాసాగర్,పంచాయతీ రాజ్ అధికారులతో పాటు మహిళా సర్పంచ్ లు వున్నారు.

ఏఐసిటిఈ మెంబర్ సెక్రటరీకి ఏబిఆర్ఎస్ఎం వినతిపత్రం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్:అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహాసంఘ్ (ఏ బి ఆర్ ఎస్ ఎం) సోమవారం తిరుపతిలోని టీటీడీ ఎస్ వి డబ్ల్యు పాలిటెక్నిక్ కళాశాలలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ) మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ రాజీవ్ కుమార్ ను ఏ బి ఆర్ ఎస్ ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై. వి. రామి రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థుల వివిధ సమస్యల పై వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజనీరింగ్ ,పాలిటెక్నిక్ కళాశాలల లోని అన్ని అధ్యాపక ఖాళీలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, యాజమాన్యాలని ఆదేశించాలని,అధ్యాపకులకు కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సి ఏ ఎస్) ను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు ఏఐసిటిఈ నిబంధనల ప్రకారం జీతాలు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు, పరిశోధనా విద్యార్థులు అందరికీ ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకాన్ని అమలు చేయాలని, ఏఐసిటిఈ ఫెలోషిప్ ను ఇంజనీరింగ్ లోని అన్ని విభాగాలకు వర్తింపచేయాలని,కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ ఫ్యాకల్టీ మాదిరిగా ఏఐసిటిఈ సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లను పొందేందుకు అనుమతించాలని, సివిల్, మెకానికల్, కెమికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ వంటి సాంప్రదాయ విభాగాలలో విద్యార్థుల నమోదును పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో కాంట్రాక్ట్,అడహాక్ గా పనిచేస్తున్న అధ్యాపకులకు రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ లో వెయిటేజ్ ఇవ్వడం వంటి సమస్యలను వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ ఏ ఐ సి టి ఈ లోని సంబంధిత అధికారుల తో చర్చించి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం,ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలకు తగిన విధంగా ఉత్తర్వులు ఇచ్చి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మావతి, ప్రిన్సిపాల్, ఎస్ వి డబ్ల్యు పాలిటెక్నిక్ కళాశాల టిటిడి విద్యా సంస్థల ఏ బి ఆర్ ఎస్ ఎం కన్వీనర్, ఏ బి ఆర్ ఎస్ ఎం ఇంజనీరింగ్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్. సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్. బాల సుబ్రహ్మణ్యం, ఏ బి ఆర్ ఎస్ ఎం రాష్ట్ర కోశాధికారి ప్రొఫెసర్ ఎం. రాజశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ జీ.వి. రమేష్ బాబు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

కూటమి సర్కారుపై యువత పోరు

- కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా భారీ ర్యాలీ చేపట్టిన వైయస్ఆర్ యువజన విభాగం
- ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి బకాయిలు విడుదల చేయాలని జాయింట్ కలెక్టర్ కి వినతి
- ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం చేస్తామని హెచ్చరించిన వైయస్ఆర్ యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : యువత,విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ వైయస్ఆర్ యువజన విభాగం పోరు బాట పట్టింది. చిత్తూరులోని అమూల్ డైరీ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టి,అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొత్తగా ఉద్యోగాలు ఇవ్వక, ఇస్తానన్న నిరుద్యోగ భృతి ఇవ్వక మోసం చేస్తూ, ఉన్న ఉద్యోగాలు తీసివేస్తూ లక్షలమంది పొట్ట కొడుతోందని అన్నారు. విద్యాదీవెన, వసతి దీవెన అందక, చదువుకునే లక్షలాది మంది యువత తీవ్ర కష్టాలు పడుతున్నారు. పేదలకు ఉన్నత చదువులు సాకారం కావాలన్న సమున్నత లక్ష్యంతో ప్రారంభించిన విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు ఈ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదని, సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం వల్ల యువకుల తల్లిదండ్రులు అధిక వడ్డీలకు అప్పులు చేసి మరీ ఫీజులు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఆ అప్పులు తీర్చడానికి అవస్థలు పడాల్సి వస్తోందని అన్నారు. షెడ్యూల్ ప్రకారం ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపులకు టీడీపీ కూటమి సర్కారు స్వస్తి పలికిందని, 2024- 25 విద్యా సంవత్సరానికి ఫీజు రీయింబర్స్మెంట్ కింద రూ.2,800 కోట్లు, హాస్టల్ మెయింటెనెన్స్ ఖర్చులు కింద రూ.1,100 కోట్లు కలిపి మొత్తం రూ.3,900 కోట్లు చెల్లించాలన్నారు. ఇక 2025-26 విద్యా సంవత్సరానికి రూ.3,900 కోట్లు అవసరం అయితే బడ్జెట్లో కూటమి సర్కారు కేవలం రూ.2,600 కోట్లు మాత్రమే కేటాయింపులు జరిపిందని, మొత్తం రూ.7,800 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని వెంటనే ఈ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, చిరుద్యోగుల తొలగింపు ఆందోళన కలిగిస్తోందని,2.66 లక్షల మంది వాలంటీర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వారిని నమ్మించి మోసం చేశారన్నారు. ఇస్తానన్న రూ.10వేలు జీతం ఇవ్వక, ఉన్న ఉద్యోగాన్నీ పీకేశారన్నారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్లో పని చేసిన 18 వేల మంది, ఏపీ ఫైబర్ నెట్ లో 2 వేల మందిని తొలగించారు. వైద్య ఆరోగ్య శాఖలో స్పెషలిస్ట్ వైద్యుల నియామకం ఆపేశారని, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లపై రాజకీయ కక్షలతో తొలగిస్తున్నారన్నారు. ఎండీయూ వాహనాలు రద్దు చేయడం వల్ల 20 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ల ఆప్కాస్ రద్దు చేసేందుకు ప్రయత్నించడం దారుణం,పశు సంవర్ధక శాఖలో చిరుద్యోగులనూ తొలగించేందుకు ఉపక్రమిస్తున్నారని తెలిపారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4 లక్షలకు పైగా ఉద్యోగాలను తొలగించారని, తొలగించిన వారందరినీ తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం హామీ ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాలు వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. చిత్తూరు నియోజకవర్గ యువత అధ్యక్షుడు డీసీ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని, కాని జాబ్ క్యాలెండర్ ప్రకటించడంలేదన్నారు. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదలచేసి, ప్రభుత్వం గ్రూప్స్ నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగ నియామకాలు వెంటనే ప్రారంభించాలన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే వరకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీ నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో సుమారు 1.60 కోట్ల నిరుద్యోగ కుటుంబాలకు అన్యాయం జరుగుతోందన్నారు. ఏటా ఈ పథకానికి ఇవ్వాల్సింది రూ.57,600 కోట్లు కాగా, రెండు బడ్జెట్లలోనూ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శులు చెంగా రెడ్డి, కిషోర్, దొరబాబు, పలమనేరు నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్,జీడీ నెల్లూరు నియోజకవర్గ అధ్యక్షుడు కిశోర్ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షుడు కిరణ్ కుమార్, పూతలపట్టు నియోజకవర్గ అధ్యక్షుడు తేజ రెడ్డి, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు రూపేష్, సుబ్బు నాయుడు,ప్రధాన కార్యదర్శులు పగడాల శివ, బావాజీ, మండల అధ్యక్షులు గజేంద్ర,నవీన్ రెడ్డి,స్టాన్లీ, ఢిల్లీ బాబు,లోకనాథ, విద్యార్థి నాయకులు కళ్యాణ్ భరత్, కందల నరేష్, మహేష్,రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, సుమంత్, మనోజ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

డీటీ జగన్మోహన్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారుగా జగన్మోహన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన తొట్టంబేడు మండలంలో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో శ్రీకాళహస్తి తహసీల్దారు కార్యాలయంలో డీటీగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఈయనను పలువురు వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది శాలువాలతో పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి ముక్కంటి తీర్థప్రసాదాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

జగన్నాథ రథయాత్ర ను జయప్రదం చేయండి

- ఇస్కాన్ ప్రచార కేంద్రం నిర్వాహకుడు డాక్టర్ సుఖదేవ్

విశాలాంధ్ర-గూడూరు: నెల్లూరు ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో జూలై 5వ తేదీన గూడూరు పట్టణంలో 11 వ జగన్నాథ రథయాత్ర వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ ప్రచార కేంద్రం నిర్వాహకుడు డాక్టర్ సుఖదేవ్ తెలిపారు. సోమవారం గూడూరు పట్టణం సొసైటీ ప్రాంతంలో ఉన్న గూడూరు ఇస్కాన్ ప్రచార కేంద్రం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పూరీలో జగన్నాథ రథయాత్ర నిర్వహించే కార్యక్రమానికి అనుగుణంగా గూడూరు పట్టణంలో గత పది సంవత్సరాల నుండి జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది జూలై 5 వ తేదీన గూడూరు పట్టణంలో జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ ప్రతినిధులు తెలిపారు. ఈ రథయాత్ర నారాయణమ్మ గుడి దగ్గర ప్రారంభమై ఐ.సి.ఎస్ రోడ్డు, కుమ్మర వీధి, రాజా వీధి, జడ్పీ హై స్కూల్ రోడ్డు, బనికి సాహెపేట మీదుగా సుందరమహల్ రోడ్డు, టవర్ క్లాక్ మీదుగా డి.ఎస్.ఆర్ కమ్యూనిటీ హాల్ వద్దకు చేరుకుంటుందన్నారు. రథ యాత్రకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని స్థానిక భక్తులు సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బలభద్ర గోపాల్ దాస్ ప్రభు, గిరి, లక్ష్మీ పి.ఎం.రావు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో కెడిసి విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - కుప్పం: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విడుదల చేసిన డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాలలో కెడిసి విద్యార్థులు అత్యుత్తమఫలితాలుసాధించినట్లు కళాశాల చైర్పర్సన్ శాంతానగరాజ్ తెలిపారు. బి కామ్, బి ఎస్ సి, బి సి ఏ, బి బి ఏ గ్రూపులలో 9.5 పాయింట్లకు పైగా ఇద్దరు విద్యార్థులు, 8.5 పాయింట్లకు పైగా 8 మంది 8 పాయింట్లకు పైగా ఇద్దరు విద్యార్థులు సాధించారని, అదేవిధంగా పలువురు విద్యార్థులు, అకౌంట్స్, మాథ్స్, 10 కి పాయింట్లు సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్, ప్రిన్సిపల్ సుదరాణి అభినందించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యువత పోరు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు

విశాలాంధ్ర- చౌడేపల్లి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి , జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ మంత్రి వర్యులు డా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వారి ఆదేశాల మేరకు విద్యార్థులకు, నిరుద్యోగులకు జరిగిన యువత పోరులో భాగంగా.ఈ రోజు చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ కి వినతి పత్రం సమర్పిస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాయలసీమ కోఆర్డినేటర్ హేమంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి చంగా రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్, చిత్తూరు జిల్లా స్పీక్స్ పర్సన్ రాజశేఖర్ రెడ్డి, ఐటీ విభాగం అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి , యువజన విభాగం నాయకులు బావాజీ, నాగేంద్ర, మల్లికార్జున, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయులకు శ్రమ తప్పలేదు

ఆటోలో వెళుతున్న విద్యార్థులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాలల విలీనం లో భాగంగా ఉపాధ్యాయులకు శ్రమ తప్పలేదు. మండలంలోని నీర్పాకోట గ్రామపంచాయతీ పరిధిలో మైక్రోస్టేషన్ గిరిజన కాలనీలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాల లోకి విద్యార్థులను చేర్చుకోవడంలో ఉపాధ్యాయులకు శ్రమ తప్పటం లేదు. సోమవారం ఉపాధ్యాయ బృందం మండల విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు కాంపాల్యం గ్రామంలో ఉన్న దళిత, ఎస్టి కాలనీలోని మూడు పాఠశాల 3,4,5 తరగతుల విద్యార్థులను విలీనం చేశారు, విలీనం పాఠశాల విద్యార్థులను తరలించడానికి విద్యాశాఖ అధికారులు నానతంటాలు పడుతున్నారు. ఉపాధ్యాయురాలు కళ్యాణి ఉపాధ్యాయ బృందంతో కాంపాల్యం గ్రామం నుండి విద్యార్థుల కొరకు ఆటో ఏర్పాటు చేశారు. పాఠశాలకు తరలించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆటో ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు కళ్యాణి తల్లిదండ్రు లతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే కార్పొరేట్ దీటుగా మంచి విద్య తో పాటు మధ్యాహ్నం రుచికరమైన భోజనం, పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు దుస్తులు, ప్రభుత్వం అందిస్తున్నది. బడిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్ది సమస్యలకు బంగారు భవిష్యత్తును ఇస్తున్నదన్నారు. వారికి అవగాహన కల్పించారు. విద్యార్థులను తల్లిదండ్రులు ఆటోలో పంపించారు. మొదటి మండల విద్యాశాఖ అధికారి కే రవీంద్రనాథ్, రెండవ మండల విద్యాశాఖ ఆవల ముని సుబ్రహ్మణ్యం పాఠశాలను పరిశీలించారు.

ఇసుకను తవ్వేస్తున్నారు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం కడపనథం పంచాయతీకి చెందిన పెద్ద చెరువు లో ఇసుకను తవ్వేస్తున్నారు. దీన్ని ఎవరూ పట్టించుకోవట్లేదు అని పంచాయతీ కి చెందిన రైతులు తెలియజేస్తున్నారు. ఎర్రమట్టిని తీసి మోటార్ల సహాయంతో కడిగి జాడించి ట్రాక్టర్లకు ఎత్తి కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు . ఎక్కువ లోతు గుంతలు తవ్వడం వలన వర్షాకాలంలో నీళ్లు నిలవ ఉండవు కాబట్టి గుంతలను ఎక్కువగా తవ్వకుండా చర్యలు తీసుకోవాలని వారు తెలియజేస్తున్నారు. బోర్లలో నీళ్ళు ఉండడానికి చెరువులలో ఇసుక ఎత్తడానికి ఎంతో సంబంధం ఉంది, దీన్ని మండల అధికారులు గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు తెలియజేస్తున్నారు.

ఘనంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని ప్రైవేటు కల్యాణ మండపంలో జనసంఘ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘననివాళులు అర్పించారు. శ్రీకాళహస్తి పట్నం తొట్టంబేడు మండలాల కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించారు. నరేంద్రమోదీ 11 సంవత్సరాలు సుపరిపాలనపై వివరించారు. ముందుగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ దేశం కోసం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం మరువలేనిదన్నారు. ఒకే ప్రధాని... ఒకే జెండా. ఒకే చట్టం అనే నినాదంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. జమ్ము కాశ్మీర్ స్వయంప్రతిపత్తి ఆర్టిక్370 రద్దు కోసం ఆయన విశ్రాంతంగాపోరాటం చేశారన్నారు. ఆయన బాటలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నడిని 370 ఆర్టికల్ను రద్దు చేయడంలో సఫలీకృతం అయ్యారాన్నరు. ప్రధానమంత్రి 11 ఏళ్ల సుపరిపాలనపై నాయకులు, కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, చంద్రప్ప, కండ్రిగ ఉమ, శైలజ, గోపాల్, ప్రజ్ఞశ్రీ, వెంకటేష్, హరీష్ రెడ్డి, గరికపాటి రమేష్, అమర్నాథ్, డిల్లీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేంద్ర, రాష్ట్ర ప్రభత్వ వ్యతిరేక విధానాలపై సీపీఐ రాజీలేని పోరాటం చేస్తోందని ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం సీపీఐ అనేక రాజీలేని పోరాటాలను చేసిందన్నారు. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో భూసమస్యలు ఇంటి సమస్యలు పరిష్కార దిశగా చేపట్టి పేదల సొంతింటి కలను నేరవేర్చిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. శతజయంతి ఉత్సవాలను సీపీఐ నిర్వహించుకుంటోందని తెలిపారు. మహాసభల సందర్భంగా సీపీఐ వంద జెండాలతో ర్యాలీలు, చేపట్టం, వంద చెట్లు నాటడం, వంద కాగడాలతో ప్రదర్శన చేయనున్నట్లు తెలిపారు. ప్రజలను ఇందులోభాగస్వాములను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకుడు రొడ్డ గోపి, జిల్లా ప్రజానాట్యమండలి అ్యధ్యక్షులు చారులత, శాఖ కార్యదర్శులు మునెమ్మ, గంగమ్మ, మునిరాజ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ కేంద్ర పథకాలు అందేలా చూడాలి

విశాలాంధ్ర-చంద్రగిరి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు గ్రామీణ స్థాయిలో ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ఆ పార్టీ నేతలు తెలిపారు. సోమవారం భారతీయ జనతా పార్టీ చంద్రగిరి బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో జనసంగ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన సందర్భంగా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు టి. సుబ్రహ్మణ్య యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శ్యాం ప్రసాద్ ఒకే దేశం ఒకే చట్టం ఒకే ప్రజా అనే నినాదంతో ఎలుగెత్తి చెప్పారని తెలిపారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటముని మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక పథకం భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రతి ఒక్క పేదవాడికి అందే విధంగా చూడాలని కోరారు. అలాగే శ్యాం ప్రసాద్ యొక్క బలిదానం ఏ విధంగా జరిగినదనే విషయాన్ని కార్యకర్తలకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు ముని గంగిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు టి ఏ ప్రసాద్, కాకిమా ను మునిరాజ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ యాదవ్, జిల్లా కార్యదర్శి దీనదయాల్ నాయుడు, సంగీతం దొరస్వామి, మోహనరాజులు, దొరస్వామి నాయుడు, ఇందు శేఖర్ పాల్గొన్నారు.

సాధికారతతో సుపరిపాలన సాధ్యం: డీఎల్‌డివో

విశాలాంధ్ర-గూడూరు: సాధికారత తో సుపరిపాలన సాధ్యమని గూడూరు డిఎల్డివో వాణి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో ఎనిమిది మండలాలకు సంబంధించిన మహిళ సర్పంచులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక స్వపరిపాలనలో మహిళా సాధికారిత-గ్రామీణాభివృద్ధి దిశగా మార్పు పై మూడు రోజులు పాటు మహిళా సర్పంచ్ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపీడీవో మధుసూదనరావు, డిప్యూటీ ఎంపీడీవో మోహన్, ఏంఓ.టి. ఎంపిడిఓ బ్రహ్మయ్య, ఆర్‌పిలు, గూడూరు, మనుబోలు, బాలయపల్లి, డక్కిలి, కోట, సైదాపురం, చిల్లకూరు, వెంకటగిరి మండలాల మహిళా సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం

ప్రజా విజ్ఞప్తుల దినం

విశాలాంధ్ర-వెంకటగిరి: తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపల్ 14 వ వార్డు కౌన్సిలర్ మరియు వెంకటగిరి నియోజకవర్గ వై.యస్. ఆర్.సి.పి. పార్టీ ఆర్.టి.ఐ. విభాగపు అధ్యక్షుడు ఆరి శంకరయ్య వెంకటగిరి మున్సిపాలిటి సుధర్శన్ నగర్ సచివాలయంలో-8 సోమవారం ప్రజా విజ్ఞప్తుల రోజు జరగడం జరిగినది . ఇందులో బాగంగా 14 వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య ప్రజాల దగ్గరనుండి అర్జీలు స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది. 15వార్డు హనుమాన్ నగర్ లో వాటర్ ట్యాంక్ కి గెట్ వాల్ పనిచేయక నీరు మొత్తం వృదాగా పోతున్నాయి. ఈ ట్యాంక్ నుండి 14,15,16,17,18,వ వార్డులకు నీరు సరఫరా చేస్తుంది .గేట్ వాల్ రిపేర్ వలన పై 6 వార్డులకు నీటి సరఫరా నిలిచిపోయినది. బొగ్గుల మిట్ట నందు నీటి మోటార్ కాలిపోవడం వలన అశోక్ ఏ.ఈ సిబ్బందితో వచ్చి మోటారు రిపేర్ కి తీసుకొని వెళ్లారు, సాధ్యమైనంత త్వరగా మోటర్ బాగుచేసి అమర్చవలసినదిగా కోరుతున్నాము. 14వ వార్డు బొగ్గులమిట్ట నందు జయరామయ్య ఇంటి ముందు మురుగు గుంట నందు నీరు చేరి ఎటు వెళ్ళుటకు వీలులేకపోవడం వలన, దుర్గంధం బరితంగా ఉంది మరియు దోమల విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయి. పై విషయాలను మున్సిపల్ కమిషనర్ పరిశీలించి తగిన పరిష్కారాలు చూపవలేను.

స్కూల్లు విలీనం చేయొద్దని గ్రామస్తుల నిరసన

విశాలాంధ్ర-పలమనేరు : రూరల్ మండలం, కొలమాసనపల్లి పంచాయతీ, అయ్యంరెడ్డిపల్లి గ్రామస్తులు స్కూళ్లను విలీనం చేయొద్దని పాఠశాల గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు. వారి కథనం మేరకు అయ్యంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో 20 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పాఠశాలను శ్రీరంగరాజ పురం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలతో విలీనం చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ రెండు గ్రామాల మధ్య రెండు కిలోమీటర్ల దూరం ఉంది. దారి పొడవునా వాగులు వంకలు దాటుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. గతంలో అనేక సార్లు వర్షాలు పడినప్పుడు వాగులు పొంగి వరద నీరు రోడ్డుపై ప్రవహించాయి. తగ్గుప్రాంతం అయినందున చిన్నపాటి వర్షానికే వరద నీరు రోడు పైకి చేరుతోంది. ఈ నేపథ్యంలో చిన్న పిల్లలను బడికి ఎలా పంపిం చాలని అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడున్న పాఠశాలనే కొనసాగించాలని, లేదంటే పిల్లలకు బడి మాన్పించడం తప్ప మరొక దారి లేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందు తున్నారు. పలమనేరు శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ స్పందించి అయ్యంరెడ్డిపల్లి పాఠశాలను కొనసాగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఏయం పురం క్వారీ లీజు అనుమతులు రద్దు చేయండి

తహసిల్దారు రాజశేఖర్‌కు సర్పంచ్ శిరీష శ్రీనివాసులు రెడ్డి వినతి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం అలిమేలు మంగాపురం గ్రామంలో నడుస్తున్న గ్రావెల్ క్వారీ లీజు అనుమతులను రద్దు చేయాలని గ్రామ సర్పంచ్ శిరీష శ్రీనివాసులు రెడ్డి అధికారులకు విన్నవించారు.సోమవారం గ్రీవెన్స్ డేను పురస్కరించుకుని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దారు రాజశేఖర్ను కలిసి గ్రావెల్ క్వారీ ఇబ్బందులను ప్రస్తావించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ ప్రధానంగా రిజర్వ్ ఫారెస్ట్కు 100 మీటర్ల లోపే క్వారీ నడుస్తుందన్నారు. రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 305లో గ్రావెల్ క్వారీకి అనుమతులు ఇచ్చినట్టు పేర్కొన్నారు. అయితే ఇదే గాక 307, 322 సర్వే నెంబర్ భూమిలోను అక్రమంగా గ్రావెల్ తవ్వి తరలిస్తున్నట్టు ఆమె ఆరోపించారు. దీంతోపాటు 11 కెవి విద్యుత్తు లైన్ పోల్ చుట్టూ మట్టి తవ్వకాలు జరపడంతో ప్రమాద భరితంగా మారిందన్నారు.అందువల్ల దీనిపై విచారించి గ్రావెల్ క్వారీకి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని తహసిల్దార్ రాజశేఖర్కు సమర్పించారు. కాగా గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అనుమతులు తీసుకొని గ్రావెల్ తరలించిన అప్పట్లో అభ్యంతరం చెప్పని గ్రామ సర్పంచ్ ప్రస్తుతం క్వారీ లీజులు రద్దు చేయాలని రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించడంపై విమర్శలు వినిపించడంతోపాటు చర్చనీయాంసంగా మారింది.

పాలిటెక్నికల్ కోర్సుల అడ్మిషన్ల కోసం

కొనసాగుతున్న కౌన్సిలింగ్

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో పాలిటెక్నికల్ కోర్సుల అడ్మిషన్కు సంబంధించి పాలీసెట్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి ఆధ్వర్యంలో ప్రధాన పరిశీలన అధి కారిని రిజ్వాన్, పరిశీలనాధికారి జోత్స్న, బీసీ సంక్షేమ వసతి గృహాధి కారి గంగాధర్ బృందం కౌన్సిలింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాలీసెట్ ప్రవేశ పరీక్షల్లో ర్యాంక్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పదవ తరగతి మార్క్ లిస్ట్, కౌన్సిలింగ్ ఫీజు చెల్లింపు రసీదు వంటివి పరిశీలించి వెబ్ ఆప్షన్లో ఆప్షన్ కూడా నమోదు చేస్తు న్నారు. ఈ క్రమంలో సోమవారం 32001 నుంచి 50000 వరకు ర్యాంకు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లో పరిశీలన జరుగుతోంది. పలు ప్రాంతాల నుంచి పలువురు విద్యార్థులు అధికారులు నిర్వహిస్తున్న కౌన్సిలింగ్కు హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలకు సర్టిఫికెట్ల పరిశీలన కొన సాగుతోంది. తొలిసారిగా కౌన్సిలింగ్ కేంద్రాన్ని సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలకు కేటాయించారు.

కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుకు ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడును సోమవారం టీడీపీ నాయకులు శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్యానాయుడు, మాజీ కౌన్సిలర్ దుర్గాప్రసాద్ విజయవాడ లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్రమంత్రిని ఘనగా సత్కరించి ముక్కంటి ప్రసాదాలను అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రితో చర్చించారు.

జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: అంతర్జాతీయ ఒలంపిక్ డే పురస్కరించుకుని తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నుంచి మహతి ఆడిటోరియం వరకు భారీ ప్రదర్శన నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప విద్యాశాఖ అధికారి కే బాలాజీ గౌరవ అతిథులుగా తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసి యేషన్ అధ్యక్షులు ఎలమంచిలి ప్రవీణ్ ప్రత్యేక ఆహ్వానితులుగా డిఎస్‌డిఓఎన్ శశిధర్ ఒలంపిక్ జ్యోతిని వెలిగించి ప్రారంభిం చారు. అనంతరం తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ ఒలంపిక్ ర్యాలీ నందు దాదాపు 1000 మంది క్రీడా సంఘాలు, క్రీడాకారులు కోచులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలమంచిలి ప్రవీణ్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ కోశాధి కారి సాయికుమార్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, ఫుట్బాల్ సంఘం రెడ్డప్ప, మునయ్య, కరాటే సంఘం, రత్నాకర్, రెజ్లింగ్ కార్యదర్శి ఉదయ్, జన అకాడమీ కిరణ్, బాడీ బిల్డింగ్ సంఘ ప్రతినిధి బద్రి, డీఎస్సీ కోచ్‌లు గోపి, వినోద్, ఇందూజ, ఆది, ప్రేమ్‌నాథ్, సాయిసుమతి, హరి పీటీలు, పి.డిలు పాల్గొన్నారు.

చౌడేపల్లి మండల వ్యవసాయాధికారిగా మోహన్ కుమార్

విశాలాంధ్ర-చౌడేపల్లి: అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం నుండి బదిలీపై వచ్చారు. ఇక్కడ వ్యవసాయాధి కారిగా పనిచేస్తున్న వి.జ్యోతమ్మ పుంగనూరు సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో వ్యవసా యాధికారిగా బదిలీ అయ్యారు.

మున్సిపల్ పారిశుద్ధ్యం అవుట్ సోర్సింగ్ కార్మికులకు

- ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేయాలి
- ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోరేపల్లి రామచంద్రయ్య డిమాండ్

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమావేశం సోమవారం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. సమావేశ ప్రాధాన్యతను కార్మికులకు వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోరేపల్లి రామచంద్రయ్య, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు, పలమనేరు నియోజకవర్గం సిపిఐ కన్వీనరు సి.చెన్నకేశవులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకాన్ని పారిశుద్ధ్య కార్మికులకు వర్తింప చేయాలని, అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, పెరిగిన జనాభాకు అనుగుణంగా అదనపు సిబ్బందిని పెంచాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని, పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ డి.ఎ.లను మంజూరు చేయాలని, నూతన పిఆర్‌సి విడుదల చేయాలని, సర్వీస్ పెన్షన్ ఇవ్వాలని, సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని నాయకులు డిమాండ్ చేశారు. సమావేశంలో పలమనేరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాస, సుందరయ్య, చంద్రప్ప, జయమ్మ, శంకరమ్మ, చంద్రయ్య, సరస్వతి, సత్యబాబు, చిన్నబ్బ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం పై అలసత్వం వద్దు

ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ జి.విద్యాధరి

విశాలాంధ్ర-చిత్తూరు: పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ జి.విద్యాధరి వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరములో గ్రీవెన్స్ హాల్ నందు (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం లో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి విద్యాధరి, తో పాటు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో డిఆర్వో మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్లు అనుపమ, విజయ లక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు వాటిని పరిష్కరించే విధంగా పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరిత గతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు వినతలను జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్, డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు చిత్తూరు ఆర్డీవో లకు అందజేశారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

కార్మికులకు అండ ఎర్రజెండా

మెకానిక్‌లకు షెడ్లు ఏర్పాటు చేయాలి
సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నగరంలో ఉన్న అన్ని రకాల మెకానిక్స్ కార్మికులకు శాశ్విత షెడ్లు నిర్మాణం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు సోమవారం తిరుపతి బైరాగి పట్టిన సిపిఐ కార్యాలయంలో తిరుపతి మెకానిక్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిపిఐ రెండవ శాఖ మహాసభ మహేంద్రా అధ్యక్షతన జరిగింది ఈ సమావేశముకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మురళి మాట్లాడుతూ కార్మికులకు అండగా ఎప్పుడూ ఎర్రజెండా ఉంటుందని ఎర్రజెండా అండతో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి విజయం సాధించినట్లు ఆయన గుర్తు చేశారు. 1925 డిసెంబర్ 26వ తారీఖున ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో ప్రముఖ పాత్ర పోషించిందని కొనియాడారు నేడు సిపిఐ శత వార్షికోత్సవాల సందర్భంగా మహాసభలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని ఈ మహాసభల ద్వారా కార్మిక వర్గ సంక్షేమం కోసం ఎర్రజెండా పోరాటాలను రూపకల్పన చేసుకుని కార్మికులందరూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య జై విశ్వనాథ్ మాట్లాడుతూ తిరుపతి నగరం విస్తరణకు జనాభా పెరుగుదలకు కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ పాత్ర పోషించిందని అనేక కాలనీల నిర్మాణం చేయడం ద్వారా నిరుపేదలకు అందరికీ సొంత ఇంటి ఇంటి కోసం ఇళ్ల స్థలాలు పంచిన చరిత్ర సిపిఐ సొంతమని అన్నారు ఈ తరుణంలో మెకానిక్స్ చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తక్షణమే ఉపాధి కల్పించాలని వారు కోరారు ఈ సభలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.శివ, గుజిరి సంఘం జిల్లా కార్యదర్శి అల్లా బక్షు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జె.నాగరాజు మెకానిక్స్ పాల్గొన్నారు.

జూలై 5న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-చిత్తూరు: జూలై 5న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్ష దారులు సద్వినియోగం చేసుకోవాలని డిఎల్ఎస్ ఏ సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి భారతి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రమైన చిత్తూరులో డిఎల్ఎస్ ఏ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎల్ఎస్ఏ కార్యదర్శి భారతి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జూలై 5వ తేదీన లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, తదితర కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్‌లో సమస్య లను పరిష్కరించుకుంటే సమస్య పూర్తి కావడంతోపాటు అపిల్ చేసుకునే అవకాశం కూడా ఉండదన్నారు. జూలై 5వ తేదీన ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటల వరకు జరిగే లోక్ అదాలత్ ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.

ఎస్వీ మ్యూజియం అభివృద్ధి పనులపై సమీక్ష

విశాలాంధ్ర-తిరుపతి: తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర మ్యూజియం అభివృద్ధి పనులపై టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సోమవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చీఫ్ మ్యూజియం ఆఫీసర్ (ఇన్‌చార్జ్) సోమన్ నారాయణ ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అదనపు ఈవోకు మ్యూజియంలో ప్రస్తుత అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా అదనపు ఈఓ మాట్లాడుతూ మ్యూజియాన్ని ప్రపంచ స్థాయి వస్తు ప్రదర్శనశాలగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. భద్రతా పరంగా తీసుకోవలసిన సమగ్ర చర్యలు, ఆధునిక సాంకేతికత ఆధారంగా సీసీ కెమెరాలు, హెడ్ కౌంట్ సెన్సార్లు, గార్డులు, గైడులు, తదితరాలను ఏర్పాటు చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. మ్యూజియం ప్రాంగణంలో అభిప్రాయ సేకరణ కోసం ఫీడ్‌బ్యాక్ కియోస్క్‌ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం ఆయన మ్యూజియం తెరిచే సమయం, టికెట్ ధర, కళాఖండాల సంరక్షణ గది, అధికారిక సెల్ఫీ పాయింట్ తదితర అంశాలపై కూడా సమీక్ష నిర్వహించారు. నిర్మాణ దశలో ఉన్న అన్ని పనులను నిర్దేశించిన సమయం లో పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో టీటీడీ సీఈ సత్య నారాయణ, ట్రాన్స్‌పోర్ట్ జీఎం శేషారెడ్డి, ఈఈలు సుబ్రహ్మణ్యం,శ్రీనివాస్, మనోహర్, డీఈ ఎలక్ట్రికల్ చంద్రశేఖర్, వీజీఓ సురేంద్ర, హెల్త్ ఆఫీసర్ డా. మధుసూదన్, మ్యూజియం క్యూరేటర్ శివకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.